


నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
సోమవారం
31-03-2025
పేజీలు 8

## ఆదరా బాధరా సర్వేతో
# పీ-4లో తప్పులు



- నిన్న ఉల్లాస్.. నేడు పీ-4లో తప్పులు.!
- పేదవారు ధనికులుగా.. ధనికులు పేదవారుగా మారిన వైనం.!
- సర్వే పూర్తి చేయాలనే తప్ప. సర్వే పై చిత్త శుద్ధి లేదనే ఆరోపణలు.!

**మెరకముడిదాం మార్చి 30 మేజర్ న్యూస్:** పేదరికం లేని రాష్ట్రాన్ని నిర్మించాలని ప్రభుత్వం పి. ఫోర్ సర్వేను నిర్వహించింది. 20 శాతం మంది నిరుపేదలకు ఉన్నత స్థితిలో ఉన్న పది మంది ధనవంతులు సహాయం చేసేందుకు దీనిని ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే పేదవాడు ధనవంతుడుగా మారాలని కాన్సెప్ట్ తో ప్రవేశపెట్టిన పి.ఫోర్ సర్వే ఆబాసపాలయ్యిందన్న విమర్శలు వస్తున్నాయి. ఎలాగో, ఓలా ఉగాది నాటికి పూర్తి చేయాలని తపనతో చేయించిన ఈ పి.ఫోర్ సర్వే అంతా తప్పులు తడకగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. సర్వేను ఎంత వేగంగా పూర్తి చేసామా! అనేది కాకుండా ఎంత నిబద్ధతతో చేశామన్న చిత్తశుద్ధి సర్వే అధికారులపై లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సర్వేలో కొన్ని చోట్ల ధనికులును పేదవారుగానూ, పేదవారిని ధనికులుగానూ గుర్తించినట్లు అనేక ఆరోపణలతో కూడిన ఆధారాలు కూడా ఉన్నాయి. దీనంతటికీ కారణం సర్వేను వేగం వేగవంతం చేయాలని, టార్గెట్లు ఫిక్స్ చేసిన కారణంగా ఈ తప్పులు దొర్లినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. నిన్న ఉల్లాస్ లోనూ, నేడు పి.ఫోర్ లో తప్పులు జరిగాయి . వీటన్నిటికీ కారణం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పర్యవేక్షణ చేసిన అధికారులు సర్వే అవ్వని వేరే కార్యక్రమం అవ్వనీ వాటి లోటు, పాట్లు జోలికి వెళ్లకుండా, పూర్తి చేయడం పైనే దృష్టి పెట్టిన కారణంగానే సర్వేల లో తప్పులు దొర్లాయని సమాచారం. ఏదైనా కార్యక్రమం చేపట్టామా ! అయిపోయిందా! కాన్సెప్ట్ తో కాకుండా దానిని ఆచరణలో పెట్టేందుకు సక్రమ మార్గంలో కార్యక్రమంను నడిపించామా! లేదా! అన్న విషయంపై అధికారులు దృష్టి పెట్టిన నాడే సర్వేలైనా, మరే కార్యక్రమమైనా సక్రమంగా జరుగుతాయన్నది నగ్నసత్యం. ఇదిలా ఉండగా ఈ పి.ఫోర్ సర్వే ముందు నిరుద్యోగుల కోసం వచ్చిన వర్క్ ఫ్రం హెూం సర్వేను కూడా చివరలో వదిలేసినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. మొత్తానికి సర్వేలు పేరిట ప్రజలు తల రాతలు మారుతాయి అనుకుంటే ఈ సర్వేలలో అధికారులు అలసత్వం వల్ల కొన్ని, కొన్ని చోట్ల తప్పులు దొరలటంతో మొదటికే మోసం వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సమాచార సాధనాలు పాత్ర తప్పొప్పులను ఎత్తి చూపగలవు వాటి పాత్ర అంతే. కానీ వాటిని సరిచేసే భాధ్యత అదికారుల మీద ఉందని అధికారులు గ్రహించాలి. అధికారులు భేషజాలకు పోకుండా, ఇప్పటికైనా గ్రామంలో పి.ఫోర్ సర్వే లో తప్పులు జరిగి ఉంటే వాటిని సరిదిద్దే కార్యక్రమం పై అధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## విశాఖలో ఐపీఎల్ మ్యాచ్‌ను
# వీక్షించిన లోకేష్, రామ్మోహన్‌నాయుడు



**విశాఖపట్నం, మార్చి 30 మేజర్ న్యూస్:** ఐపీఎల్ లీగ్ లో భాగంగా ఆదివారం వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ను ఐసీసీ ఛైర్మన్ జైషా , , బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్, ఎంపి శ్రీ భరత్, మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు విచ్చేసిన వీరికి ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరంతా కలిసి స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ వీక్షించారు.

### శిలాఫలకం ఆవిష్కరణ

ఏ స్టేడియంలో ఆదివారం స్టేడియం పునరుద్ధరణ, ఆధునీకరణను పురస్కరించుకుని శిలాఫలకం ఆవిష్కరణ జరిగింది. ఈ శిలాఫలాకాన్ని ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి శిలాఫలకాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు.

# క్యాన్సర్ పెషేంట్‌కు ధైర్యం చెప్పిన హోం మంత్రి అనిత



**విశాఖపట్నం, మార్చి 30 మేజర్ న్యూస్:**రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను ఓ క్యాన్సర్ పెషేంట్ కోరారు. శ్రీకాకుళంకు చెందిన లతశ్రీ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ఆమె ఇటీవల తరచూ టీవీల్లో రాష్ట్ర హెూం మంత్రి అనితను చూసేవారు.. అసెంబ్లీ సమావేశాల్లోనూ, పలు సభలు సమావేశాల్లో మంత్రి మాట్లాడిన తీరు ఆమెను ఎంతగానో ఆకట్టుకున్నాయని,ఈ నేపథ్యంలో హెూం మంత్రి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను లతశ్రీ తన భర్త ఆనంద్ కు తెలిపారు. ఆనంద్ కొంతమంది సన్నిహితుల ద్వారా ఆ సమాచారాన్ని మంత్రి అనితకు తెలియజేశారు. లత శ్రీతో మంత్రి అనిత విడియో కాల్ లో ఈరోజు మాట్లాడారు. ధైర్యాన్ని మించిన మెడిసన్ లేదని లతశ్రీకు ధైర్యం చెప్పారు. పెద్ద పెద్ద ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నవారు కూడా తిరిగి ఆరోగ్యంగా కోలుకుంటున్నారని, త్వరలోనే శ్రీకాకుళం వచ్చి,మిమ్మల్ని కలుస్తానన్నారు. ఎప్పుడైన మాట్లాడాలనిపిస్తే-నాకు వెంటనే ఫోన్ చెయ్యాలని చెబుతూ లతశ్రీ కి హెూం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.

## పేదరికం లేని సమాజ స్థాపనకు
# ఉగాది నాంది కావాలి
## కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, మార్చి 30 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సత్సంకల్పంతో అందుబాటులోకి తీసుకొస్తున్న పీ-4 అనే నూతన విధానం ద్వారా పేదరికం లేని సమాజ స్థాపన సాధ్యపడుతుందని, దానికి విశ్వావసు నామ సంవత్సర ఉగాదే నాంది కానుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ధనవంతులు.. పేదలకు చేయూతనివ్వటం.. ఆర్థికంగా అండగా నిలవటమే పీ-4 విధానం ప్రధాన లక్ష్యమని, దాని ఉద్దేశాలను అర్థం చేసుకొని ప్రజలంతా ఒకరికొకరు సహకరించుకోవాలని, పేదరికం లేని సమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పంచాంగ శ్రవణాన్ని ఒక స్టాటస్టికల్ రిపోర్టుగా భావిస్తానని దానిలో పొందుపరిచిన అంశాలన్నీ లక్ష్యాలకు, విజయాలకు ప్రతిరూపాలుగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలంతా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, వారి లక్ష్యాలను చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు. జీడీపీలో 15 శాతం వృద్ధి రేటు




సాధించేందుకు, 2047 స్వర్ణాంధ్ర సాకారంలో పాలుపంచుకునేందుకు ప్రజలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, త్వరలోనే విశాఖను అన్ని విధాలుగా పూర్తిగా అభివృద్ధి చెందిన జిల్లాగా నిలబెట్టడంలో తమదైన పాత్ర పోషించాలని ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, జిల్లా టూరిజం శాఖ ఆర్డీ జగదీశ్, పర్యాటక శాఖ అధికారి సుధాసాగర్, జ్యూ క్యూరేటర్ మంగమ్మ, భీమిలి ఆర్డీవే సంగీత్ (తరువాయి 2వ పేజీలో)

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలకు తెలిపిన మజ్జి



**ఆనందపురం మార్చి 30 మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ సందర్భంగా అల్లా తన కరుణతో అందరినీ దీవించాలని జెడ్పీ చైర్మన్, విజయనగరం జిల్లా వైకాపా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. అందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు, ప్రశాంతత లభించాలని కోరారు. రంజాన్ మాసం జీవితాల్లో వెలుగు నింపాలనీ, ప్రేమ, శాంతి, సామరస్యాన్ని అందించాలనీ కోరారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు మరియు ప్రార్థనలతో మన హృదయాలను శుద్ధి చేసుకోవాలని, విజయానికి మార్గం సుగమం కావాలని ఆయన కోరారు

## వైసీపీ ఉపాధ్యక్షులుగా నర్సి కృష్ణ



**కొయ్యూరు మార్చి 30 మేజర్ న్యూస్:** కొయ్యూరు మండల వైసీపీ ఉపాధ్యక్షులుగా పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు నియమించడం పట్ల కొయ్యూరు మండల వైసీపీ నాయకులు నర్సి పాపారావు, సురబోయిన సత్యారావు, పొత్తూరు లక్ష్మి కోనే కన్నయ్య, బుజ్జిబాబు, కాకర బాలరాజు, డి .కుమారి, వి నారాయణమ్మ, తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ విలేఖర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తనపై మీద నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీని పునర్ వైభవం తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని అలాగే మండల పార్టీ నాయకుల అందరిని కలుపుకుంటూ పార్టీ కోసం పాటుపడుతానని అన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### స్థానిక ఎస్ఐ రమేష్ నాయుడు వెల్లడి




**గరుగుబిల్లి ,మార్చి30,మేజర్ న్యూస్:** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు.మండల పరిధిలోని గొట్టివలస గ్రామములో ఆదివారం సివిల్ రైట్స్ డే కార్యక్రమ మును నిర్వహించారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ చట్టాలపై ప్రజలకు మరింత అవ గాహన కలిగించేందుకు సివిల్ రైట్స్ డే కార్యక్రమమును గ్రామ పంచా యతీల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరా లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## బల్దేవ్స్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు



**సూర్య ప్రతినిధి, విశాఖ పట్నం:** అంతరించిపోతున్న కళలలో కర్ర సాము ఒకటని వాటిని ఈనాటి తరానికి అనేక సంవత్సరాలుగా నేర్పిస్తున్న బి. ఏ లక్ష్మణ్ దేవ్ ను సెంట్రల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సెక్రెటరీ రాము కొని ఆడారు. ఆదివారం ఉగాది సందర్భంగా బల్దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ (కర్ర సాము, కత్తి సాము) ఆధ్వర్యంలో సెంట్రల్ పార్క్ లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ పార్క్ సెక్రెటరీ రాము తో పాటు పార్కు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలు ఎంతో చక్కగా కర్ర సాము, కత్తి సాము చేస్తున్నారని ఈ విద్య చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని వారు చెప్పారు. మరి ఎంతోమందికి ఈ విద్యను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ దేవ్ కి సూచించారు. ముందుగా చిన్నారులు చేసిన కర్ర సాము పలువురుని ఆకర్షించాయి. అనంతరం అందరికీ ఉగాది ప్రసాదం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ సభ్యులతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపై

# అన్యమత ప్రచార రాతలు..!

- ఉగాది రోజున హిందూ మత విశ్వాసాలపై దాడి
- విరుచుకుపడుతున్న హిందూ సంఘాల ప్రతినిధులు
- మోహరించిన పోలీసులు






**నరసన్నపేట/ జలుమూరు మార్చి 30 మేజర్ న్యూస్:** హిందూ దేవాలయాల గోడలపై అన్యమత ప్రచారం శిలువ, క్రైస్తవ సూక్తులతో కలకలం సృష్టించిన దుండగులు జలుమూరు మండలం ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయంతో పాటు మరికొన్ని ఆలయాల గోడలపై రాతలు, శిలువ గుర్తులు,ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆర్ ఎస్ ఎస్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పోలీసుల రంగ ప్రవేశం పోలీసుల బందోబస్తు ఏర్పాటు జలుమూరు మండలం కామేశ్వరిపేటలో భారీగా పోలీసుల మోహరింపు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, ఆర్ ఎస్ ఎస్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధుల ఉగాది రోజున చోటు చేసుకున్న ఘటనతో గ్రామస్తులు ఆందోళన తక్షణమే దుండగులను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్, గ్రామానికి చేరుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం శ్రీకాకుళం జిల్లాలోని జలుమూరు మండలంలో కామేశ్వరిపేట గ్రామంలోని ఎండల మల్లి ఖార్జునస్వామి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఆంజనేయస్వామి హిందూ ఇతర దేవాలయాల్లో హిందువులకు ఎంతో పవిత్రమైన పర్వదినాన అపచారం చోటు చేసుకుంది. మూడు 300 ఏళ్ల చరిత్ర కలిగిన ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయంలోని గోడలపై కొందరు దుండగులు ఏసుక్రీస్తు శిలువ వేయడంతో పాటు ఏసుని నమ్మని వాడు పాపి, యేసు మీ రాకకై ఎదురుచూస్తున్నాడు, ఎహోవా మాత్రమే దేవుడు వంటి వ్యాఖ్యలు రాయడంతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది. శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత కొందరు దుండగలు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడినట్టు గ్రామస్తులు చెబుతున్నారు. ఆదివారం ఉగాది కావడంతో భక్తులు ఆలయానికి చేరుకోవడంతో ఆలయ గోడలపై ఇటువంటి రాతలు కన్పించడంతో వెంటనే వారు గ్రామపెద్దలకు, అర్చకులకు విషయాన్ని వివరించినట్టు సమాచారం. గ్రామ పెద్దల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఆలయానికి చేరుకొని ఆలయ గోడలపై ఉన్న రాతలను పరిశీలించారు. కామేశ్వరిపేటలోని ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయంతో పాటు సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయ గోడలపైన, మరో ఆలయంపైనా ఇదే రకమైన రాతలు కన్పించడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ఆలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకొని హిందూ ఆలయాలపై గోడలపై అన్యమత ప్రచార రాతలు చూసి దుండుగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని ఉపేక్షించవద్దని, వారి వెనుక ఎంతటి వారు ఉన్న తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఉగాది నాంది కావాలి



మాధుర్, డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, డీఈవో, ఐసీడీఎస్ పీడీ, డీఆర్డీఏ పీడీ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.స్థానిక వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఆదివారం నిర్వహించిన ఉగాది వేడుకలు శాస్త్రోక్త పూజలు, వేదపారాయణ మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవంగా జరిగాయి. పంచాగ పఠన వేదిక వద్ద ఉత్సమూర్తులుచ, వివిధ ఆలయాల ప్రధాన అర్చకులు ఆశీనులవ్వగా.. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. అతిథులను అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి సంప్రదాయ రీతిలో వేదిక వద్దకు తీసుకెళ్లారు. పంచాంగకర్తలు పంచాగం శ్రవణం చేయగా అతిథులంతా విశేష అంశాలను వేదికపై నుంచి ఆసాంతం విన్నారు.విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వేదపండితులు వేదపారాయణం చేయగా.. పంచాంగకర్తలు పానిహారం నరసింహమూర్తి, పానంగపల్లి రంగనాథాచార్యలు, జి. శేషాచార్యులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ ఏడాది జిల్లా ప్రజలు సుభిక్షంగా.. సుఖసంతోషాలతో జీవిస్తారని, విస్తారంగా వర్షాలు కురుస్తాయని సమృద్ధిగా పంటలు పండుతాయని తెలిపారు. రైతులు ఆర్థిక పురోగతి సాధిస్తారని, మంచి జీవనాన్ని కొనసాగిస్తారన్నారు. పరిపాలన పరంగా చూసినట్లయితే జిల్లా వాసులకు సుపరిపాలన అందుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దక్షతతో కూడిన పాలన అందిస్తారని ఉద్ఘాటించారు. అన్యమత ప్రచారం ద్వారా ప్రభుత్వాలకు కాస్త ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. అయితే ఆధ్యాత్మికంగా విరాజిల్లుతుందని పేర్కొన్నారు. విద్యారంగంలో నూతన సంస్కరణలు చోటు చేసుకుంటాయని, విద్య, ఉద్యోగాల విషయంలో మంచి శకునాలు ఎదురవుతాయన్నారు. పేదలకు బాగానే ఉంటుందని, మధ్య తరగతి ప్రజలకు మాత్రం కాస్త ఆర్థిక ఒడిదొడుకులు ఎదురవుతాయని అన్నారు. నిత్యవసరాల ధరలు పెరుగుతాయని, రోగాలు స్వల్పంగానే ఉన్నప్పటికీ కొన్ని కాలాల్లో గడ్డు పరిస్థితి తప్పదని హెచ్చరించారు. ఎండల వేడిమి ఉంటుందని, అగ్ని ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. జిల్లా ప్రగతి దశదిశలా మారుమోగుతుందని, అన్ని రంగాల్లో అనూహ్య రీతిలో అభివృద్ధి ఫలాలు సిద్ధిస్తాయని పంచాంగకర్తలు ఉద్ఘాటించారు. వ్యాపార అవకాశాలు మెండుగా ఉంటాయని, రాజకీయంగా ప్రశాంతత ఉంటుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రభుత్వ పెద్దల ప్రాధాన్యత పెరుగుతుందని జోస్యం చెప్పారు. వర్ష లగ్నం.. సింహ లగ్నం కలగలసిన ఈ విశ్వావసు నామ సంవత్సరంలో షడ్రుచుల సమ్మేళనం మాదిరి... ప్రజల జీవనం ఆశించిన విధంగానే ఉంటుందని, ఆర్థిక ఫలాలు ఒనగూరుతాయని పేర్కొన్నారు. అనంతరం వేదపండితులను, పంచాంగకర్తలను గౌరవ సూచకంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వీఎంఆర్డీఏ కమిషనర్, ఇతర అతిథుల చేతుల మీదుగా సత్కరించారు. నగదు బహుమానాలను, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల నృత్యగీతికలు, తెలుగు భాష ఔన్నత్యాన్ని, ఉగాది విశేషాలను వివరిస్తూ సాగిన కవి సమ్మేళనాలు, ఆహుతులను ఆద్యంతం అలరించాయి.

# రుణాల మంజూరులో 'గంధవరం పీఏసీఎస్'



**పద్మనాభం, మార్చి 30, మేజర్ న్యూస్ :** కోపరేటివ్ వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా పద్మనాభం మండలంలో గంధవరం పిఎసిఎస్ సుమారు 10 కోట్ల రుణాలు మంజూరు చేసి ప్రథమ స్థానంలో ఉన్నట్టు విశాఖపట్నం జిల్లా కోపరేటివ్ వ్యవసాయ పరపతి సంఘాల అధికారిక పర్సనల్ ఇంచార్జ్ జీ వి ఆదినారాయణ తెలిపారు. గంధవరం పిఎసిఎస్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అడిగర్ల వెంకటరావు ఆధ్వర్యంలో ఆదివారం సొసైటీ సభ్యులకు నిర్వహించిన మహాజన సభ సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు. గతంలో కో- ఆపరేటివ్ కిసాన్ క్రెడిట్ కార్డ్ సభ్యులకు రెండు కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేయగా, 2024 -2025 సంవత్సరంలో మూడు కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసి ప్రథమ స్థానంలో గంధవరం సొసైటీ ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే గతంలో కోటి రూపాయల వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయగా 2024-2025 సంవత్సరంలో మూడు కోట్ల 75 లక్షల రూపాయల వ్యవసాయేతర రుణాలు మంజూరు చేసినట్టు ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గంధవరం పీఏసీఎస్, సీఈఓ అడిగర్ల వెంకటరావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న కోటి రుణాల మొండి బకాయిల జప్తునకు కో- ఆపరేటివ్ సొసైటీల బ్యాంకుల కోర్టు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. 40 లక్షల రూపాయల మొండి బకాయిలకు సంబంధించి 120 మంది సభ్యులకు చట్టపరంగా 71 నోటీసులు జారీ చేయగా, ఇప్పటికే కొంతమంది మొండి బకాయి దారుల నుంచి రుణాలు వసూలు చేసినట్టు సీఈవో తెలిపారు. మిగిలిన మొండి బకాయి దారులు ఏప్రిల్ నెలాఖరులోగా బకాయిలు చెల్లించకపోతే కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా అధికారులు జప్తుకు చర్యలు తీసుకుంటారని గంధవరం పిఎసిఎస్, సీఈవో వెంకట్రావు తెలిపారు. భూములు లేకుండా గంధవరం టీఏసిఎస్ లో 330 రూపాయలతో సభ్యత్వం పొందిన వ్యక్తుల సభ్యత్వాన్ని రద్దు చేయాలని మహాజన సభలో పాల్గొన్న సభ్యులు అధికారులను కోరారు. అలాగే గంధవరం పిఎసిఎస్ నందు, బాందేవపురం పిఏసిఎస్ నందు ఒకే రైతు రెండు చోట్ల ఉన్న సభ్యత్వాలను రద్దుచేసి, ఒక్కచోటే ఉంచాలని సభ్యుల కోరారు. సొసైటీ ప్రాంగణానికి ప్రహరీ గోడ నిర్మించాలని, సొసైటీ పరిధి గ్రామాలలో ఏటీఎం ను ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోపరేటివ్ సొసైటీల సీనియర్ ఇన్స్పెక్టర్, వి సతీష్ రాజు, గంధవరం పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షులు పల్లి గణేష్, పద్మనాభం మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకట్రావు, గంధవరం పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు పిల్లా వెంకటరమణ, అనంతవరం పంచాయితీ బిజెపి నాయకులు చప్ప కృష్ణ, సొసైటీ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# జడ్పీ నిధులతో బోరు ప్రారంభం



**వి.మాడుగుల, మార్చి 25, మేజర్న్యూస్:** జడ్పి నిధులతో వి మాడుగుల జాలంపల్లి పంచాయతీలో జాలంపల్లి గ్రామంలోఎస్సీ కాలనీలో 15 వ ఆర్థిక సంఘ నిధులతో లక్ష రూపాయలు తొ ఎస్సీ కాలనీలో బోర్వె ల్ తీయడం జరిగింది ఈ ఉగాది పర్వదినం సందర్భంగా జాలంపల్లి సర్పంచ్ దారా మల్లేశ్వరి చిన్ని తో బోర్ ఓపెనింగ్ చేయడం జరిగింది సుమారుగా ఐదు సంవత్సరాలుగా బోరు లేక నీరుకు ఇబ్బందికి పడగా స్థానిక సర్పంచ్ బోర్ వెల్స్ తో బోరు తీయించి నీరికి ఇబ్బంది లేకుండా ఆయన చేశారని స్థానిక కాలనీవాసులు ఆయనకు రుణపడి ఉంటామని వాళ్ళ ఆనందం వ్యక్తం చేశారు కాలనీవాసులు అందరూ సర్పంచ్ కి ధన్యవాదాలు తెలుపురు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారా మల్లేశ్వరి చిన్ని వార్డు మెంబరు గొర్లి అప్పలనాయుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గండెం వెంకటరమణ కాపు సంఘం అధ్యక్షులు చల్లా సత్యనారాయణ నాయి బ్రాహ్మణ నాయకులు చప్పా ఈశ్వరరావు రామి ఈశ్వరరావు ఎస్సీ కాలనీ యూత్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# టీ20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన విజయ్



**నర్సీపట్నం మార్చి 30 మేజర్ న్యూస్:** టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ నర్సీపట్నం శివపురం కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న నర్సీపట్నం ప్రీమియర్ లీగ్ సీజన్-1 టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ముందుగా కొబ్బరికాయ కొట్టి క్రికెట్ పిచ్‌ను ప్రారంభించిన అనంతరం, టాస్ వేసి తొలి బంతిని ఆడి టోర్నమెంట్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, 2018లో ఇదే మైదానంలో 110 టీంలతో భారీ టోర్నమెంట్‌ను డే అండ్ నైట్ మ్యాచ్‌లుగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రతి టీంకు డ్రెస్ కోడ్‌తో పాటు క్రికెట్ కిట్‌ను కూడా అందజేసినట్లు వివరించారు. ఆటను స్పోర్టివ్‌గా తీసుకోవాలని, గెలుపోటములు సహజమని, ఎటువంటి గొడవలు లేకుండా స్నేహపూర్వకంగా ఆడాలని ఆయన సూచించారు. యువత స్పోర్ట్స్& గేమ్స్‌లో ఉత్సాహం చూపించాల్సిన అవసరముందని, స్పోర్ట్స్ కోటాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు నేవీ, పోలీస్, ఎయిర్ ఫోర్స్ వంటి విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. గెలుపొందిన టీములకు భారీగా బహుమతులు అందించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు బహుమతులు వివరాలు నర్సీపట్నం ప్రీమియర్ లీగ్ సీజన్-1 టి20 టోర్నమెంట్‌లో మొదటి బహుమతి 66,666, రెండో బహుమతి ?33,333 గా నిర్ణయించామని నిర్వాహకులు తెలిపారు.

# వృత్తి ఆధారంగానే కులాలు

**రావికమతం మార్చి 30 మేజర్ న్యూస్:** వృత్తి ఆధారంగానే కులాలు ఏర్పడ్డాయని ఆర్ఎస్ఎస్ అనకాపల్లి జిల్లా ప్రచారక్ శ్రీహరి తెలిపారు. ఆదివారం మండలంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చు,పోరాటాలకు స్వస్తి చెప్పాలని కోరారు. వృత్తి ఆధారంగానే కులాలు ఏర్పడ్డాయన్నారు. ఈ దృష్ట్యా కుల వివక్షతకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కుటుంబాల వలన నేటి సమాజన్ని పట్టిపీడిస్తున్న మహిళలపై అత్యాచారాలు తగ్గి గౌరవం పెరుగుతుందన్నారు. సత్ప్రవర్తన, చట్టానికి లోబడి ప్రవర్తన ఉండాలని తెలిపారు. స్వదేశీ వస్తువులు ఎక్కువగా ఉపయోగించాలని, స్వదేశీ భావన మర్చిపోరాదని హితవు పలికారు. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ నాయుడు, విడుదల గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ తో కలిసి క్రికెట్ వీక్షించిన ఎమ్మెల్యే విజయచంద్ర




**పార్వతీపురం, మార్చి 30, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విశాఖ విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మంత్రిని కలిశారు. అనంతరం విశాఖలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ సన్రైజర్స్ మధ్య ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే మైదానంలో సందడి చేసి ప్రేక్షకులను ఉత్సాహపరిచారు.

# మినీ గురుకులం పాఠశాలను సందర్శించిన బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు



**పాచిపెంట, మార్చి 30, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పాచిపెంట మినీ గురుకులం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సందర్శించారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి నుంచి వారికి అందుతున్న సౌకర్యాలు సేవలు ఆరా తీశారు. అనంతరం పాఠశాల పరిసరాలను వంటకాలు ఉండే ప్రదేశాన్ని వంటగదిని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సూచించారు. వంటకాలను రుచి చూసి మరొకంత మెరుగైన ఆహారాన్ని విద్యార్థులకు పంపిణీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల యొక్క ఆహారం మరియు ఆరోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని నిరంతర పర్యవేక్షణ ఉండాలని సిబ్బందికి సూచించారు. పదవ తరగతి పరీక్షలు కు హాజరవుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని, సోషల్ మీడియాకు సెల్ ఫోన్లు కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని కోరారు. సి సి కెమెరాలు నిరంతరం పనిచేస్తూ ఉండాలని , అనధికార వ్యక్తులును అనుమతించరాదని తెలిపారు.

# చిట్టివలస ఫుట్ బాల్ గ్రౌండ్‌లో నమ్మిరాము మెమోరియల్ ఫుట్ బాల్ టోర్నమెంట్




**తగరపువలస, మార్చి 30, మేజర్ న్యూస్ :** ఫుట్ బాల్ క్రీడాకారుడు, ఫుట్ బాల్ క్రీడను అమితంగా ఇష్టపడే ఆటగాడు క్రీ. శే. నమ్మి రాము పేరిట వారి కుమారుడు నమ్మి మురళీ కృష్ణ యాదవ్ స్థానిక చిట్టివలస ఫుట్ బాల్ గ్రౌండ్ లో నమ్మి రాము మెమోరియల్ ఫుట్ బాల్ టోర్నమెంట్ను ఈ నెల 28 నుండి 30 వరకు 3 రోజులు పోటీలు నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్ ప్రారంభానికి రాష్ట్రఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ లో ఉత్తరాంధ్ర నుండి నుండి 8 టీములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ అక్రమాని చిన్నబాబు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కిరిడివలస రోడ్డును వెంటనే నిర్మించాలి

**డుంబ్రిగుడ, మార్చి30, మేజర్ న్యూస్:** కిరిడివలస రోడ్డు నిర్మాణంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆ గ్రామ గిరిజనులు విమర్శలు గుప్పిస్తున్నారు. మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ, 40 లక్షలు కేటాయించి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్ అప్పగించిన ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి నాలుగేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తి పూర్తి చేయకుండా ఒకపక్క అధికారుల నిర్లక్ష్యం, మరోపక్క కాంట్రాక్టులు నిర్లక్ష్యం ఈ నిర్లక్ష్యంతోనే ఆ ప్రాంత గిరిజనులకు శాపంగా మారిందని విమర్శలు గుప్పిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు అంటున్నారు. వర్షాకాలంలో మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావటం లేదని కిరిడీవలస, చిన్న కాగవలస గిరిజనులు కోరుతున్నారు.

## తెలుగు వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆమదాలవలస, మార్చి 30, మేజర్ న్యూస్:** ఆమదాలవలస పట్టణం శ్రీపాలపోలమ్మ తల్లి ఆలయం ఆవరణలో శ్రీకాకుళం జిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రచురించిన తెలుగు వార్షిక క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఉగాది సందర్భంగా తెలుగు వార్షిక క్యాలెండర్ ను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో శుభ పరిణామమని మాజీ జడ్పిటిసి, మురళీధర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బొడ్డేపల్లి మాధురి అన్నారు. విశ్వవసు నామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో పాడి పంటల అభివృద్ధి చెందాలని, రైతులంతా సంతోషంతో మెలగాలని కోరారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు అంపోలు రామాచార్యులు, బగాది భాస్కరరావు, డాక్టర్ మల్లెల కృష్ణ ప్రసాద్, రైల్వే స్టేషన్ మాస్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## లోతుగెడ్డ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



**కొత్తూరు మార్చి 30(మేజర్ న్యూస్ ):** మండల కేంద్రమైన కొత్తూరు లో ప్రసిద్ధి చెందిన రామాలయం లో మండల పరిషత్ నేత, దేశం నాయకులు లోతుగెడ్డ తులసీ తులసీ వర ప్రసాదరావు ఆధ్వర్యంలో స్థానిక రామాలయం లో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు.మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్య కార్యక్రమం అహుతులను ఆకట్టుకొంది. కార్యక్రమంలో కవులు వారియొక్క రచనలు కవితలు పలువుర్ని ఆకట్టుకొన్నాయి.ఉగాది సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు ఉగాది పండుగ యొక్క విసిష్టత గూర్చి వివరించారు.ఉగాది పచ్చడి విసిష్టత ను గూచి సంబరాల్లో పాల్గొన్న వారికి వేద పండితులు తెలియ జేశారు. పిల్లలు చేసిన నృత్యప్రదర్శన ఆకట్టుకోండి.సంబరాల్లో పాల్గొన్న అధితులు విసిష్ట అధితులు, ఉపాధ్యాయుల ను మాజీ సర్పంచ్ తాతబాబు, తులసీ వర ప్రసాదరావు సన్మానించారు. కార్యక్రమం లో వివిధ ప్రాంతాలనుండి ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## సీఎం చేతులు మీదుగా కొరికానకు ఉగాది పురస్కారం



**కొత్తూరు మార్చి 30 (మేజర్ న్యూస్ ):** పాతపట్నం నియోజకవర్గం లో కొరికాన పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రభుత్వం గుర్తించి ఉగాది పండుగ రోజున సుడా చైర్మన్ సతీమణి కొరికాన భావానీ ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సన్మానించి ఉగాది పురస్కారం అందజేశారు.ముఖ్యం గా పాతపట్నం నియోజకవర్గం లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న యల్ యన్ పేట, హిరమండలం మండలాల్లో కొరికాన పౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఇవే కాకుండా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టి పేద బడుగు వర్గాల ప్రజలు సేవలు అందిస్తుందుకు కొరికాన సేవలు ప్రభుత్వం గుర్తించింది. అనతి కాలంలో కొరికాన పౌండేషన్ ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రభుత్వం గుర్తించడం గమనార్హం పాతపట్నం నియోజకవర్గం లో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిచంద్రబాబు భావానీని కోరారు. భవానీ కి ఉగాది పురస్కారం అందజేయడం తో మండల జనసేన అధ్యక్షులు దొంపాక జయరాజ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.

## మున్సిపాలిటీలో నీటి సరఫరాకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల: ఎమ్మెల్యే కూన



**ఆమదాలవలస, మార్చి 30, మేజర్ న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీలో ఇంటింటికి త్రాగు నీటి సరఫరా చేయుటకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయము నుంచి ఆదివారం ప్రకటనలో తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాలు ప్రకారం అర్బన్ వాటర్ సప్లై ఇంప్లిమెంట్ చేయుటకు రూ. 68.80 కోట్లు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో పట్టణ ప్రాంతంలో త్రాగునీటి సరఫరాను మెరుగు పరిచేందుకు, శివారు ప్రాంతాలకు నీటి ఎద్దడి లేకుండా ఇంటింటికి నీటిని సరఫరా చేయుటకు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. వేసవి దృశ్య త్రాగు నీటి సమస్యలు లేకుండా నాకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులు విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**పలాస,మార్చి 30,మేజర్ న్యూస్:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శిష్ట కరణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీదలకు నిత్యవసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేసారు.పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో గల వారి ఇళ్లవద్దకు వెళ్లి సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు అందరూ ఉగాది ఆనందాన్ని పంచుకోవాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు.కార్యక్రమంలో విజయ్ కుమార్ పట్నాయక్, డబ్బీరు నాగభూషణరావు, సదా శివుని. ప్రసాదరావు, మహంతి,శ్రీనివాస పట్నాయక్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు మంచే జరగాలి: కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, మార్చి 30, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆకాక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఆదివారం డా బి. ఆర్ అంబేద్కర్ కళావేదికలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఉగాది ఉత్సవాలకు జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం శాసన సభ్యులు, జాయింట్ కలెక్టర్ తో కలసి పాల్గొన్నారు. మంగళవాద్యాల అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం శాసన సభ్యులు జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షడ్రుచులు కలిగిన ఉగాది పచ్చడి చాలా బాగుటుందన్నారు. జిల్లాలో పి4 సర్వే చేయడం ప్రారంభమౌతుందని పేర్కొన్నారు. సర్వే వల్ల బడుగు బలహీన వర్గాల వారికి మంచి జరుగుతుందన్నారు. పి 4 కార్యక్రమం ఉగాది పర్వదినాన అమరావతిలో ప్రవేశపెట్టడం చాలా శుభపరిణామం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందడంతో తెలుగు సంవత్సరాది "శ్రీ విశ్వావసు నామ" ఉగాదికి స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పర్వదినం ఉగాది పండుగ అని, షడ్రుచులు మేళవించిన "ఉగాది పచ్చడి" వలే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పూర్తి బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రకృతి అన్ని విధాలా కరుణించి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి సిరుల పంటలు పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వేదంపండితులు అతిధులకు వేద ఆశీర్వచనం పలికారు. వేద పండితులను అతిధులు సత్కరించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా దైవజ్ఞ ధర్మపురి గౌరీ శంకర శాస్త్రి పంచాంగ శ్రవణంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరంలో అంతా మంచి జరుగుతుందని అన్నారు. గత 20 సంవత్సరాల నుండి ఆదాయం కన్నా వ్యయం అధికంగా ఉండేదని ఈ సంవత్సరం ఆదాయం కన్నా వ్యయం తక్కువ అన్నారు. రైతులకు ఆనందకరమైన సంవత్సరం అన్నారు. ఈ సంవత్సరం రెండు చంద్రగ్రహణాలు ఉన్నాయన్నారు. ఆదాయ, వ్యయం, రాజపూజ్యం, అవమానం తదితర వివరాలను రాశుల వారీగా వివరించారు. తదుపరి పంచాంగ పఠనాన్ని చేసిన ధర్మపురి గౌరీ శంకర శాస్త్రికి గారికి, దేవాదాయ శాఖ ఎంపిక చేసిన అర్చకులకు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు దుశ్శాలువ, పుష్పమాలలతో సత్కరించారు.

శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న వారికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ ఉగాది పచ్చడి ఎలా ఉందో అలాగే మన జీవితాలు ఒడిదుడుకులకు వస్తాయని, అంతిమంగా విజయం అందరికీ వరించాలన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, సంక్షేమ ఫలాలు, ప్రజల జీవితానికి సంతోషాల తోరణాలు అని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మీరు ఎంత సంతోషంగా ఉన్నారో జీవితాంతం అంతే సంతోషం అందరికీ లభించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కవులు కె.వి రాజారావు, బొంతు సూర్యనారాయణ, పొంటూర్నారు సుబ్రహ్మణ్యం, ఈ వేమన, ఉప కలెక్టర్ సవరమ్మ, మండా శ్రీనివాస రావు, అరవెల్లి అనంతరామం, దామోదరాచారి, రమణమూర్తి, రావాలి నాగేశ్వరరావు, బోగిల ఉమామహేశ్వర రావు, పూడి జనార్ధనారావులు కవి సమ్మేళనంలో పాల్గొని తమ కవితలు వినిపించిన కవులకు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన గాయత్రి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాసరావు, కార్యక్రమ నిర్వాహకులకు ముఖ్య అతిధులు దుశ్శాలువ, పుష్పగుచ్చాలతో సత్కరించారు.ఈ వేడుకలకు జిల్లా రెవిన్యూ అధికారి ఎం వెంటేశ్వర రావు, కెఆర్సి ఉప కలెక్టర్ లక్ష్మణ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు విశ్వ మోహన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కిరణ్, ఐ.సి.పి.ఎస్ పథక సంచాలకులు శాంతిశ్రీ, జిల్లా పంచాయతీ అధికారిణి భారతి సౌజన్య, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, జిల్లా ఉద్యాన అధికారి ప్రసాద్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి త్రినాద్ స్వామి, డిఎస్ఓ సూర్య ప్రకాష్, జిల్లా పరిషత్ సిఇఓ కుమార్ రాజ్, జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.వి.ప్రసాదరావు, నెహ్రూ యువ కేంద్ర జిల్లా సమన్వయాధికారి కె.వి.ఉజ్వల్, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైపీయల్8ను ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు

**నరసన్నపేట మార్చి 30 మేజర్ న్యూస్ :** నరసన్నపేటలోని జూనియర్ కళాశాల మైదానంలో ఎర్రన్న ప్రీమియర్ లీగ్ (వై పి ఎల్ ) ఉదయం 9 గంటలకు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. నరసన్నపేట వై ఎం సి ఏ ఆధ్వర్యంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు సారధ్యంలో, వైపిఎల్ సెక్రటరీ నరసన్నపేట మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు పర్యవేక్షణలో ఉగాది సందర్భముగా ఈ క్రికెట్ మ్యాచ్ లో ఘనంగా




నిర్వహించబడ్డాయి. 48 టీములు పాల్గొన్న క్వాలిఫైడ్ మ్యాచ్ లలో 16 టీమ్స్ ని ఫైనల్ గా సెలెక్ట్ చేసి ఉగాది పర్వదినాన ఆదివారం నాడు డే & నైట్ మ్యాచ్ లు నిర్వహించారు. మొదటి విజేత కు 51,000/, ద్వితీయ విజేత కు 25000/-, మెన్ అఫ్ ది సిరీస్ కు 5000/-,

నగదు మరియు షిల్డ్స్,మెమంటోన్స్,మెడల్స్ బహుకరించడం జరుగుతుందని క్రీడాకారులు అందరికి భోజన సదుపాయం ఏర్పాటు చెయ్యటం జరిగింది. హోరాహోరీగా క్రికెట్ ఐపీఎల్ పోటీలు నిర్వహించారు. ఫ్లడ్లైట్ల వెలుగులో రాత్రి వరకు కొనసాగుతున్నాయి.

# ఘనంగా ఉగాది సంబరాలు



**లక్కవరపుకోట, మార్చి 30 మేజర్ న్యూస్:** మండలములో తెలుగు సంవత్సరాదిని ఆదివారం ఎల్ కోట మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఈ ఏడాది విశ్వావసు నామ సవంత్సర ఉగాది గా పండితులు నిర్ణయించారు ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి దేవునికి నైవేద్యంగా పెట్టి ప్రజలు సేవించారు కొత్త ఏడాదికి ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో ఆయా గ్రామ వేద పండితులు పంచాంగ శ్రవణం చేసి రాసుల వారి ధన ఫలాలు చదివి వినిపించారు ఈ కార్యక్రమాలలోఆయా గ్రామపెద్దలు ప్రజలు అధికసంక్యలో పాల్గొన్నారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎల్.కోట మండలం ఖాసాపేట గ్రామంలో గల సీతారాముల వారి ఆలయంలో నిర్వహించిన వూగాధీ వేడుకల్లో పాల్గొన్నారు పంచాంగ శ్రవణం చేయగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి , భర్త రాం ప్రసాద్ మరియు కుటుంబ సభ్యులందరు పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ విశ్వావసు నామ సంవత్సరంలో విజయాలు సిద్ధించి, సకాలంలో వర్షాలు కురిసి, సాగునీరు సమృద్ధిగా లభించి, పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటూ కోళ్ల దంపతులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడిని స్వీకరించారు.ఎల్ కోట మేజర్ పంచాయతీ లో వేద పండితులు అక్కజోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యములో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం చేసారు.

# దేవుని సేవకు అదృష్టం ఉండాలి: సీఐ తిరుపతిరావు



**గరుగుబిల్లి,మార్చి30,మేజర్ న్యూస్:**ఉగాది పర్వదినాన్ని పుర స్కరించుకుని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ఆద్వర్యంలో డాక్టర్ డొల్లు పారినాయుడు అధ్య క్షతన ఉగాది పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.వి. తిరుపతిరావు మాట్లాడుతూ దేవుని సేవ చేయాలంటే అదృష్టం ఉండా లని, సేవ చేసే భాగ్యం అందరికీ కలగదన్నారు.అటువంటి అవకాశం కొద్ది మందికి మాత్రమే కలుగు తుంద ని, ధన వస్తు రూపేణా ఎవరైనా విరా ళముగా ఇవ్వగలరని అయితే తమ పూర్తి సమయాన్ని దేవుని సేవకు వినియోగించడం అసాధారణ మైన విషయమన్నారు.ఈమేరకు దైవ సేవలో నిమగ్నమైన విశ్రాంత రైల్వే స్టేషన్ మాస్టర్ మరియు విశ్రాంత యు.పి. స్కూల్ ప్రధానోపాధ్యా యుడును అభినందించారు. టి.టి.డి ఎస్. టి. ని ఏర్పాటు చేసి తోటపల్లి దేవాలయాన్ని అభివృద్ధి చేయుటకు జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ పారినాయుడు విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ పారినాయుడు ఆధ్వర్యంలో సేవకులకు ఉగాది పురస్కార ప్రదానోత్సవం చేయడం సంతోష దాయకమన్నారు.తోటపల్లి దేవస్థానం ఒకప్పుడు చిన తిరు పతిగా ఖ్యాతి పొందిందని,ఈ ఆల యంలో గతంలో అనేక రాష్ట్రాల నుండి వేలాది దంపతుల వివాహాలు జరిగాయని వారు ఇప్పటికీ ఈ పుణ్యక్షేత్ర మహిమలు కొనియాడు తూనే ఉంటారని తన అను భవా లను పంచుకున్నారు.అనంతరం దేవుని సేవలో ఎటువంటి ప్రయో జనమూ ఆశించకుండా వారి యొక్క పూర్తి సమయాన్ని వెచ్చించి నిరం తరం దేవాలయ నిర్మాణం మరియు అభివృద్ధి కొరకు పాటుపడుతున్న తోటపల్లికి చెందిన రిటైర్డు స్టేషన్ మాస్టర్ తామాడ పకీరునాయుడు సరళా దేవి దంపతులను మరియు గౌరీపురం గ్రామానికి చెందిన రిటైర్డు హెడ్ మాస్టర్ ను అభినందించి దుశ్శాలువా,మెమెంటో మరియు వేద ఆశీర్వాదాలతో ఘనంగా సత్క రించారు. డాక్టర్ డి పారినాయుడు మాట్లాడుతూ సేవ చేసేవారికి లభించే గౌరవంతో చాలామంది స్ఫూర్తి పొందుతారన్నారు.శ్రీవిశ్వా వసు నామసంవత్సరం అంటే శుభప్రదమైన పనులు చేయగలిగే సంవత్సరమని అందువలనే ఈరోజున ఉగాది పురస్కారం అందించి అందరిలోనూ స్ఫూర్తి నింపేందుకు నిర్ణయించి ఈకార్య క్రమాన్ని చేపట్టామన్నారు. నిస్వా ర్థంగా నిరంతరం దేవుని సేవలో ఉన్నవారికి తగిన గుర్తింపు ఉంటుం దని అందుకు నిదర్శనంగా ఈ పుర స్కార మహోత్సవాన్ని చెప్పవచ్చని తెలిపారు.సన్మాన గ్రహీత తామాడ దుర్గారావు మాట్లాడుతూ 1969 లో వెలసిన వేంకటేశ్వరుని మహిమలు చాలా గొప్పవని, స్వామి వారిని దర్శించుకున్న వారి కోరికలు తీరు తాయని, వారి అనుగ్రహంతో సేవ చేసే అవకాశం కలిగిందని జీవిత మంతా స్వామి వారి సేవలో తరి స్తానని అన్నారు.ప్రతి సంవత్సరం ఉగాది పండుగ నాడు వేంకటేశుని సన్నిధిలో పంచాంగ శ్రవణం నిర్వ హిస్తున్న పంచాంగ కర్త సుధాకర శర్మకు ట్రస్ట్ తరపున సత్కరించారు. ఈకార్యక్రమంలో టి.టి.డి.ఎస్. టి.అన్నదాన కమిటీ అధ్యక్షులు మోణంగి ప్రకాశరావు, అన్నదాన కమిటీ ట్రెజరర్ మార్కొండ పకీరు నాయుడు, విశ్రాంత రెవెన్యూ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, దేవా లయ ప్రధాన అర్చకులు వి.వి. అప్పలాచార్యులు, ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు మిరియాల గౌరీశ్వరరావు, డి. సునీత, వంగల మోహనరావు, చింతాడ పార్వతీశం,వేంకటేశుని సేవకుల మహిళా వాలంటీర్లు ఉమామహేశ్వరి, పార్వతి, సరళా దేవి, ప్రమీల బృందం మరియు ట్రస్ట్ సిబ్బంది విశ్వేశ్వరరావు,రజని, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, మార్చి 30 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన పైడ అరుణ అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పైడ అరుణ కి రూ 25,166 /-లు ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి, ఆదివారం ఎమ్మెల్యే ఆ చెక్కులను లిప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి క్యాంప్ ఆఫీస్, గుమ్మలక్ష్మీపురం లో అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మ లక్ష్మీపురం మండల నాయకులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసీతా రామ మందిరముకు వెండి బంగారు ఆభరణాలు సమర్పణ



**గరుగుబిల్లి, మార్చి30, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని పెద్ద వీధి రామ మందిరంకు బంగారము మరియు వెండి ఆభరణాలను ఉగాది పర్వదినం సందర్భంగా గుళ్ళ కాశినాయుడు అన్నపూర్ణమ్మ దంపతులతో పాటు, గుళ్ళ రామ్ నరేష్, డాక్టర్ సంతోషి కుమారి దంపతులు ఆదివారం సమర్పిం చారు.ఈమేరకు శ్రీసీతా రామ లక్ష్మణ మరియు ఆంజనేయ స్వామికి వెండి కిరీటాలతో పాటు, విగ్రహాలకు వెండి కనులు నామా లును ఆలయ అర్చకులు బంకుపల్లి సూర్యనారాయణ శర్మకు అంద జేశారు. అదే విధముగా శ్రీసీతాదేవి అమ్మవారికి బంగారు బొట్టు మరి యు ముక్కుపుడకను సమర్పిం చారు. ఈసందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు.ఈకార్య క్రమంలో గుల్ల శంక ర్రావు,చింతాడ రుద్రకోటే శ్వరరావు,రామాలయ కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలంతా సుభిక్షింగా ఉండాలి:



**బొబ్బిలి మార్చి 30 మేజర్ న్యూస్:** తెలుగు సంవత్సరం విశ్వావసు నామ ఉగాది పర్వదిన నేపథ్యంలో తెలుగు ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఆనందంతో శుభిక్షముగా ఉండాలని కోరుతూ రోటరీ మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు, రైల్వే పించనుదారుల సంస్థ జాతీయ అధ్యక్షులు అర్ వి యెస్ రాఘవ రావులు కోరుతూ ఆదివారం ఉగాది సందర్భంగా స్థానిక తెలుగు తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. విశ్వావసు నామ సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాప్రజలుకు ,బొబ్బిలి ప్రజానీకానికి ఉషస్సులు వెదజల్లుతూ ఈ తెలుగు సంవత్సరం అంత ఆరోగ్యా %శీ% ద్ర ప్రదేశ్ గా ఉపాధి కల్పనా ఆంధ్రప్రదేశగా ఉండాలని పాలకులకు మంచి ఆలోచనలు, దూరదృష్థి న్యాయం, సమభావంతో కూడిన శక్తి జ్ఞానం, వివేచన కలిగిన పాలన ఇవ్వాలని వారు ఆశాభావ వ్యక్తం చేశారు.వీరితోపాటు కారుణ్య సంస్థ కార్యదర్శి యెస్ సోమేశ్వర రావు పాల్గొన్నారు.

## నాగవంశ సంక్షేమ సంఘంలో ఘనంగా ఉగాది వేడుకలు



**విజయనగరం టౌన్ మార్చి 30 మేజర్ న్యూస్:** సృష్టి ఆరంభ సంకేతంగా జరుపుకునే ఉగాది పండగ సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఇస్తుందని విజయనగరం నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని ఆదివారం నాగవంశ సంక్షేమ సంఘ భవనంలో ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవనాపు విక్రమ్ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలు, మంచి చెడులను ఆత్మ స్థైర్యంతో ఎదుర్కోని జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. ఉగాది పచ్చడి లోని రుచులు ఆ విషయాన్ని మనకు తెలియజేస్తాయన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, అందరూ సుఖః సంతోషాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. పంచాంగ కర్త శ్రీ తనికెళ్ల ప్రభాకర శాస్త్రి పంచాంగ శ్రవణం చేస్తూ ద్వాదశ రాసుల ఫలాలు, గ్రహ స్థితి గతులను, పుష్కరాలు, గ్రహణాలు, పాడి, పంటలు, వర్షపాతం, కాలమాన నియమాలను వివరించారు. అంతకు ముందు విఘ్నేశ్వర పూజ నిర్వహించి, పంచాంగ శ్రవణం ప్రారంభించారు. అనంతరం పంచాంగ కర్త శ్రీ ప్రభాకర శాస్త్రి ని సంఘ సభ్యులు, పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగవంశ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామికి కాంస్య కిరీటం వితరణ



**బొబ్బిలి మార్చి 30 మేజర్ న్యూస్:** పట్టణంలో ఉన్న శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి వారికి ఉగాది సందర్భంగా ఆదివారం కాంస్య కిరీటం దాతలు అందజేశారు. బొబ్బిలి పట్టణానికి చెందిన మల్లేడ గోపాల కృష్ణ మంజుల దంపతులు శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి వారికి ఉగాది పర్వదినం సందర్భంగా నూతన కాంస్య కిరీటాన్ని సమర్పించారు

# తోటపల్లిలో ఘనంగా ఉగాది వేడుకలు



**గరుగుబిల్లి, మార్చి 30, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రలో చిన తిరు పతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్య క్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఉగాది పర్వదినము సందర్భముగా తిరు మల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ఉపన్యాసకులు,మరియు ప్రధమ శ్రేణి తెలుగు పండితులు పొందూరు సుధా కుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమంను నిర్వహించా రు. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వ హణాధికారి వి వి సూర్యనారాయణ పేర్కొన్నారు. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు,పెదారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.


# ఉగాది సందర్భంగా సాంప్రదాయ దుస్తులతో ఒకచోట కలయిక



గరుగుబిల్లి, మార్చి 30, మేజర్ న్యూస్: సంస్కృతి సాంప్ర దాయా లకు ప్రతీక అయిన ఉగాది పండుగ రోజున మండల పరిధిలోని రావివలస గ్రామంలో ఆదివారం గుంట్రెడ్డి ,చౌక్కాపు, మజ్రాపు, తదితర కుటుంబాలకు చెందిన వారు సాంప్రదాయ దుస్తులతో అందరూ ఒకదగ్గర కలుసుకుని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ప్రతి సంవ త్సరం రావివలస గ్రామంలో ఉగాది పండుగ రోజున సాంప్రదాయ దుస్తు లతో అందరూ ప్రధాన వీధిలోని వైజంక్షన్లో కలుసుకుని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. ఉగాది పండుగ తెలుగువారి సంస్కృతి సాంప్రదా యాలకు అద్దము పడుతూ ఇంటిం టా ఆనందాన్ని పంచుకుంటూ వచ్చిన ఈకొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండా లని గుంట్రెడ్డి సత్యనారాయణ, చౌక్కాపు శ్రీనివాసరావు,చౌక్కాపు తిరుపతిరావు,గుంట్రెడ్డి శంకర్రావు, గుండ్రెడ్డి రాంబాబు ,గుంట్రెడ్డి సురేష్ కుమార్, మజ్రాపు వెంకటనాయుడు, తదితరులు పేర్కొన్నారు.

# దిబ్బిడి దొంతుకుర్తి సన్యాసిరావు కు అర్చక పురస్కారం

**బుచ్చయ్యపేట, మార్చి 30, మేజర్ న్యూస్:** శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది సందర్భంగా దిబ్బిడి గ్రామానికి చెందిన మాణిక్యాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు దొంతుకుర్తి సన్యాసిరావు అర్చక పురస్కారం లభించింది.



ఆదివారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అర్చకులను ప్రశంసా పత్రం, సంభావనలతో సత్కరించి అభినందించారు.

# కోన , గోపాలపురం గ్రామాల్లో
# తాగునీటి అవస్థలు





- గొడేవలస గిరిజన గ్రామంలో కూడా ఇదే పరిస్థితి
- గత పది రోజులుగా తాగునీటి కోసం ప్రజల అవస్థలు
- కోన - బంగారు వలస రోడ్డు పనుల కారణంగా పైపులకు రంధ్రాలు
- మరమ్మతులు చేపట్టినప్పటికీ , రోడ్డు పనులతో మరల పైపులైనుకు రంధ్రాలు
- చేసేదిలేక చేతులు ఎత్తేసిన ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు

**మక్కువ , మార్చి 30, (మేజర్ న్యూస్) :** అసలే మండు వేసవితో ప్రజలు తల్లడిల్లు పోతున్నారు. దీనికి తోడు గడిచిన 10 రోజులగా తాగునీరు అందకపోవడంతో ఆ గ్రామస్తులు తాగునీరు కోసం తాగు నీటి కోసం తల్లడిల్లి పోతున్నారు. రోడ్డుపనులు కారణంగా రక్షిత మంచినీటి పథకం ద్వారా చేసే పైపులైన్లకు రంధ్రాలు ఏర్పడడంతో తమ మూడు గ్రామాల ప్రజలకు తాగునీటి అవస్థలు దాపురించాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో సోమవారం జరగనున్న జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదులను కార్యక్రమానికి ఆ గ్రామస్తులు ఫిర్యాదులు చేసేందుకు సిద్ధపడుతున్నారు. మండలంలో కోన గ్రామ పంచాయతీ పరిధిలో గల కోన గ్రామం తో పాటు గోపాలపురం గ్రామాలతో పాటు, డి శిర్లాం గ్రామపంచాయతీ పరిధిలో గల గొడేవలస గిరిజన గ్రామానికి గడిచిన 10 రోజులగా తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు గత్యంతరం లేని పరిస్థితిలో చేతిపంపులను , సమీపంలో ఉన్న నదీ జలాలను సేవించాల్సిన దుస్థితి దాపురించిందని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోన గ్రామం నుండి సమీప బంగారు వలస గ్రామానికి రోడ్డు పనులు జరుగుతున్నాయి. మక్కువ పైలట్ ప్రాజెక్ట్ నుండి తాగునీరు సరఫరా చేసే పైపులైన్లకు బంగారు వలస - కోన గ్రామాల మధ్య జరుగుతున్న రోడ్డు పనుల్లో భాగంగా రోడ్డు ప్రక్కన వేసే బెర్మలను పక్కనే ఉన్న పొలాల నుండి జెసిబి సహాయంతో తవ్వడం తో రక్షిత మంచినీరు సరఫరా చేసే పైపులైన్లకు తరచూ రంధ్రాలు ఏర్పడుతున్నాయని బాధిత గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత పది రోజులగా తాగునీటి సరఫరా అందక మూడు గ్రామాల ప్రజలు అవస్థల పడుతున్న విషయాన్ని స్థానిక రక్షిత మంచినీటి పథకం నిర్వహణ అధికారులు ఇటీవల మరమ్మతులు చేపట్టి ఆదివారము నాటికి ఆయా గ్రామాలకు తాగునీరు అందించాలని సంకల్పించారు.

ఈ సంకల్పంతో మరమ్మతు పనులు పూర్తి చేసిపట్టి అనుకున్న విధంగా ఆదివారం ఉగాది పర్వదినానానికి ఆయి గ్రామాలకు తాగునీరు అందించేందుకు మరమతు పనులు పూర్తి చేశారు. అయితే ఇంతలో శనివారం సాయంత్రం మరల రోడ్డు పనులు జెసిబి తో చేపట్టడంతో పైపులైన్లకు మరల రంధ్రాలు ఏర్పడ్డాయి. దీంతో ఎంతో శ్రమపడి మరమ్మత్తులు చేపట్టిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేసేదిలేక చేతులు ఎత్తిస్తున్నారు. తాము మరమ్మత్తు పనులు చేపడుతున్నప్పటికీ రోడ్డు పనులు పేరుతో జరుగుతున్న తవ్వకాలు కారణంగా రక్షిత మంచినీటి సరఫరా చేసే పైపులకు రంధ్రాలు పడంతో తాము ఏమి చేయగలమని సంబంధిత అధికార సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గడచిన పది రోజులుగా కోన , గోపాలపురం, గొడే వలస మూడు గ్రామాలకు తాగునీరు అందకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులపై సోమవారం జరగనున్న జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదు చేయనున్నామని సంబంధిత గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

# నూకాలమ్మను దర్శించిన హోంమంత్రి, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యేలు

**అనకాపల్లి ప్రతినిధి మార్చి 30 మేజర్ న్యూస్:** ఉగాది పర్వదినం సందర్భంగా అనకాపల్లి శ్రీ నూకంభిక అమ్మవారిని దర్శించుకున్న శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రాష్ట్ర హెూంశాఖ మాత్యులు వంగలపూడి అనిత, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు. ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ఎస్. పి. తుహిన్ సిన్హా, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఆర్ డి ఒ షేక్ ఆయిషా,ఉత్సవ కమిటీ చైర్మన్ పీల నాగ శ్రీను గొల్ల బాబు, ఆలయ సహాయ కమిషనర్ వెంపల పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి, జిల్లా దేవాదాయశాఖ అధికారి సుధారాణి, ఆలయ ధర్మకర్తలు,కూటమి నాయకులు, స్థానిక నేతలు, దేవస్థానం అధికారులు,అర్చకులు. ఆశీర్వచనం చేసి,అమ్మవారి తీర్థ, ప్రసాదాలు అందజేసిన వేద పండితులు.



# త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతా: రంజిత్‌కుమార్



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 30 (మేజర్ న్యూస్):** త్వరలో తాను కాంగ్రెస్ పార్టీ లో చేరుతానని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కుచట్టం, ఉపాధి హామీ చట్టం లాంటివి రక్షించు కోవాలి అంటే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పైన పేర్కొన్న చట్టాలను నిర్వీర్యం చేస్తోందని వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ఉంటేనే పేద వారికి, సామాన్యులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. గిరిజన సంక్షేమ సంఘం స్వతంత్రంగా, పార్టీలకు సంబంధం లేకుండా యధావిధిగా గిరిజన సంక్షేమం కోసం ఎప్పటిలాగే పనిచేస్తుందని స్పష్టం చేసారు. తమసంఘానికి, పార్టీకి సంబంధం లేదని వివరించారు.

# ఘనంగా సాహితి ఉగాది పురస్కారాలు






**పార్వతీపురం, మార్చి 30, మేజర్ న్యూస్ :** సాహితీ లహరి, పార్వతీపురం మంచిపల్లి సేవా సంస్థ వారు ప్రతీ సంవత్సరం ఇచ్చే శ్రీమతి మంచిపల్లి సత్యవతి జాతీయ ఉగాది పురస్కారాలు 2022 నుండి 2025 వరకు పురస్కారాలకు ఉగాది పర్వదినం న పురస్కార గ్రహీతలు పేర్లు సాహితీ లహరి వ్యవస్థాపకులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు మరియు బాల సాహిత్య నిలయం వ్యవస్థాపకులు మంచిపల్లి పార్థసారథి ఈ ఉగాది పురస్కారాలు ప్రకటించారు. ఇప్పటి వరకు మొత్తం 14 సంవత్సరాలుగా ఈ శ్రీమతి మంచిపల్లి సత్యవతి జాతీయ ఉగాది పురస్కారాలు ఇస్తున్నాం అని శ్రీరాములు గారు తెలిపారు ఈ పురస్కారాలు గత నాలుగు సంవత్సరాలుగా 2022 నుండి 2025 గాను వరుసగా బాల సాహిత్య లో విశేష కృషి చేసినందు లకు గాను మరియు బాల సాహిత్య లో అనేక కథలు, బాల గేయాలు బాల కవితలువ్రాసి అనేక పుస్తకాలు ప్రచురించి వారి బాల సాహిత్యాన్ని ప్రతీ ఒక్కరికీ చేరి వేసినందుకు, ఈ క్రింది వారి కి ఈ పురస్కారం ప్రకటించారు బెహరా ఉమామహేశ్వరరావు పార్వతీపురం 9290061336 దార్ల బుజ్జీబాబు, గుంటూరు అమరావది నీరజా, హైదరాబాద్, 984916005 ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి, రాజమండ్రి 9849464017ఏప్రిల్ 13వ తేదీ న పార్వతీపురం లో జరిగే సాహిత్య సభ లో వీరికి ఈ పురస్కారం అంద చేయబడును అని మంచిపల్లి సేవా సంస్థ డైరెక్టర్ మంచిపల్లి పార్థసారథి తెలిపారు.

# విజయ గణపతి ఆలయంలో ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక పూజలు



**శ్రీకాకుళం, మార్చి 30, మేజర్ న్యూస్:** విశ్వా వసు నామ సంవత్సరం పురస్కరించుకొని శ్రీకాకుళం పట్టణంలోని పాలకొండ రోడ్ లో వున్న ప్రముఖ దేవాలయం శ్రీ విజయ గణపతి దేవాలయంలో నూతన తెలుగు సంవత్సరం పురస్కరించుకొని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్, దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా స్వామివారికి వివిధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. నూతన సంవత్సరం ఆదిదేవుని తొలి పూజ చేస్తే సంవత్సరం అంతా శుభాలు కలుగుతాయని అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు స్వామివారి ప్రసాదిస్తారని భక్తులు విశ్వాసంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారనీ శంకర్ అన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి ఆశీస్సులు అందరిపై కలగాలని కోరుకుంటున్నామని తెలిపారు, స్వామివారి దర్శనానికి శంకర్ దంపతులు , తో పాటు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసుంధరలో ఘనంగా ఉగాది ఉత్సవాలు



**మెళియాపుట్టి. మార్చి 30. మేజర్ న్యూస్ :** మెలియాపుట్టి మండలంలోని వసుంధర గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సలాన రాఘవులు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ శత వసంతం సందర్భంగా ఆర్ఎస్ఎస్ నేత బెస్త కామేశ్వరరావు ఉగాది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు, సైనికుడని వారి ఇరువురుని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. అలాగే హైందవ సనాతన ధర్మం గూర్చి, ఉగాది విశిష్టతను గూర్చి తెలిపారు. అనంతరం ఓ సైనికుడు బి జయకృష్ణ, ఇరవై మంది రైతులకు, దేశ ఆదాయ వనరులు పెంచేందుకు కృషి చేస్తున్న ఇద్దరు క్షేత్ర సహాయకులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బీజేపీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్, దుక్క బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ కులాల జనగణన చేపట్టాలి: సీతమ్మ యాదవ్



**పలాస, మార్చి 30, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో బీసీ కులాల జనగణన తక్షణమే ప్రభుత్వం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ..బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి కుల జనాభా ఎంతో, వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో కూడా వారికి అంత వాటా కల్పించాలని కోరారు. రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, ఈ ఏడాది బడ్జెట్లో బీసీ సంక్షేమానికి కేవలం 29 వేల కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని, ఈ నిధులు మరింతగా పెంచాలని సీతమ్మ యాదవ్ డిమాండ్ చేశారు. కుల గణన చేయడం బీసీల ప్రధాన డిమాండ్ అని, కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వ్యతిరేక వైఖరి అవలంబిస్తుందని, పద్ధతి మార్చుకోకపోతే జాతీయస్థాయిలో లక్షలాది మంది బీసీలతో మరింతగా ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో దాదాపు 139 దాకా బీసీ కులాలు ఉన్నప్పటికీ.. కేవలం 10 కులాలకు కూడా చట్టసభలలో ప్రాతినిధ్యం దక్కడం లేదని బద్రి సీతమ్మ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తక్కువ జనాభా ఉన్న అగ్రకులాలే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నాయని, అధిక జనాభా ఉన్న బీసీలకు స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలుగా గడచినప్పటికీ రాజ్యాధికారం దక్కడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటిష్ హయాంలో జరిగిన ఎన్నికలను గమనించిన ఆంధ్రాలో కుల రాజకీయాల ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. రాజకీయాలలోనూ వెనుకబడిన కులాల చైతన్యం కనిపిస్తుందని, ఇది భవిష్యత్తులో బీసీ ఉద్యమానికి దారి తీసే అవకాశాలు లేకపోలేదని, ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి తక్షణం కుల గణన చేపట్టాలని బద్రి సీతమ్మ యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు

**పరవాడ మార్చి 30 మేజర్ న్యూస్:** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మన ఈ.బోనంగి కొండపై వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి వారికి రజిత పుష్పార్చన కార్యక్రమం ప్రధాన అర్చకులు హరికృష్ణ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ బుగిడి రామ గోవిందరావు మరియు ఆలయ కమిటీ సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనగా ఈ రజిత పుష్పార్చన కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని గోత్రనామాలతో అర్చనలు పూజలు చేయించుకున్నారు .ఈ సందర్భంగా చైర్మన్ బుగిడి రామ గోవిందరావు మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరము ప్రజలందరూ సుఖసంతోషాలుతో అష్టైశ్వర్య ఆయురారోగ్య తో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నాను అని అన్నారు.

# శంబర పోలమాంబ ఆలయంలో పంచాంగ శ్రవణం



**మక్కువ, మార్చి 30, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు , శంబర ప్రజల ఆరాధ్యదైవం శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడిలో ఆదివారము నాడు శ్రీ విశ్వాసు నామ నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు పార్వతీపురం వాస్తవ్యులు ప్రముఖ పండితులు తెలుగు భాషా ప్రవీణులు శ్రీమాన్ బంకుపల్లి లక్ష్మీ నారాయణ శర్మ వారిచే పంచాంగ శ్రవణం శ్రీ పోలమాంబ అమ్మవారి సన్నిధిలో నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి గ్రామములో గల పెద్దలు పిన్నలు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ రాశి ఫలాలను తెలుసుకున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరికీ దేవాదాయ ధర్మదాయ శాఖ నుండి కండువులతో పాటు తెలుగు పంచాంగాన్ని బహుకరించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ల తో పాటు మాజీ ఫెస్టివల్ కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన




**గరుగుబిల్లి, మార్చి30, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పని సరిగా హెల్మెట్ దరిస్తే ప్రమాదాలు జరిగే సమయంలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు. మండల గొట్టివలస రహదారి జంక్షన్ లో ఆదివారం హెల్మెట్ వాడకంపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కార్యక్రమ%శీ% ను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లా డుతూ హెల్మెట్ పెట్టుకున్న అనం తరం హెల్మెట్ కు ఉన్న క్లిప్పును కచ్చితంగా ఉపయో గించాలని అటువంటప్పుడే రోడ్డు ప్రమాదాల నుండి సురక్షితంగా బయట పడవచ్చని తెలిపారు. రహదారి ప్రమాదాలకు ప్రధానంగా నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్తగా, వాహనాలు నడపడం వల్లే జరుగు తున్నాయని చెప్పారు. ద్విచక్ర వాహన చోదకులు జాగ్రత్తగా వాహనాలు నడిపి వారి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని కోరారు. అదే విధంగా మోటార్ వెహికల్ చట్టంలోని నిబంధనలను కచ్చితంగా పాటిం చాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వాహన చోదకులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉగాది వేడుకలు



**కశింకోట, మార్చి 30, మేజర్ న్యూస్:** వైభవంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కసింకోటలోని శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయం, శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉగాది వేడుకలు జరుపుకున్నారు. ఇల్ల వద్ద పూజలు జరుపుకొని ఉగాది పచ్చడి రుచి చూశారు. తెలుగు నాట సాంప్రదాయాలను మండల ప్రజలు పాటించారు. కసింకోట శ్రీ నూకంబిక ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు తమ కోర్కెలను అమ్మవారిని దర్శించుకొని తీర్చుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వహకులు ఏర్పాట్లు చేశారు.

# ఎన్ఎస్ఆర్ఐటీలో ఘనంగా 14వ వార్షికోత్సవం




**ఆనందపురం మార్చి 30 మేజర్ న్యూస్:** ఆనందపురం మండలం శొంఠ్యం పంచాయతీలో గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎన్ఎస్ఆర్ఐటి ), స్వాయత్త సంస్థ, 14వ వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. అర్వింద్ మాథుర్, సీనియర్ డైరెక్టర్ & హెడ్, గ్లోబల్ పీపుల్ ఆపరేషన్స్, సియెంట్, మరియు వి.వి. రాజశేఖర్, జనరల్ మేనేజర్, మెయింటెనెన్స్, హెచ్‌పీసీఎల్, విశాఖపట్నం హాజరయ్యారు. కళాశాల అభివృద్ధికి ఎనలేని సేవలందించిన దీర్ఘకాల అధ్యాపకులను అభినందించారు "విశిష్ట సేవా పురస్కార్" మరియు "సేవా పురస్కార్" లను వారి సేవలకు గుర్తుగా అందజేశారు. అకడమిక్ ఎక్సలెన్స్ ప్రదర్శించిన విద్యార్థులను బహుమతులు మరియు ధృవపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 3,000 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల పరిసరాలు సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడాయి. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. ఎస్. సంభు ప్రసాద్, సీఎంఓ డా. పి.ఎస్. రాజు, కార్యదర్శి డా. ఎన్. ప్రసాద రాజు మరియు చైర్మన్ శ్రీ. నడింపల్లి సత్యనారాయణ రాజు గారు హాజరై, విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసు అధికారులు, ప్రెస్ మరియు మీడియా ప్రతినిధులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిజాయితీగా విచారణ జరపాలి

### ఏడిఎం బాప్టిస్ట్ చర్చి కాపరుల ఆధ్వర్యంలో ర్యాలీ



**రామభద్రపురం, మార్చి 30 మేజర్ న్యూస్:** దైవజనులు పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా విచారణ జరిపించాలని మండల పరిధిలో ఆరికతోట ఏడిఎం బాప్టిస్ట్ చర్చి కాపరుల ఆధ్వర్యంలో బారీ ర్యాలీ నిర్వహించారు. చర్చి నుంచి గ్రామంలో అన్ని వీధుల్లో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చర్చి ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కార్యదర్శి జార్జిఎబినేజర్ లు మాట్లాడుతూ క్రైస్తవ దైవ సేవకులపైన దాడులకు పాల్పడడం హేయమైన చర్యని, భారతదేశంలో ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు అందరు సమానులని అందరూ సోదర సమానత్వం తో కలసిమెలసి ఉంటున్న తరుణంలో మైనారిటీలపై ఇలా హత్యలకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్చినం చేయడమే నన్నారు. ఆయన మరణ వార్త తెలియడంతో తెలుగు రాష్ట్రాలేనా ఆంధ్ర, తెలంగాణ ల్లోనే కాకుండా భారతదేశమంతా ఆయన మృతి పట్ల సానుభూతి ప్రకటించి దిగ్భ్రాంతికి గురి అయ్యారన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం విచారణ వేగవంతం చేసి పోస్ట్ మార్టం రిపోర్ట్ వెల్లడించాలని అలాగే సీబీఐ విచారణకు అప్పగించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మాజీ సర్పంచ్ పెంకి భీమయ్య, సున్నపు ఆదయ్య, చర్చి ఫాస్టర్ సురేష్ కుమార్, రవికుమార్, బాబ్జీ, వైస్ ఎంపిపి ప్రతినిధి పెంకి శేఖర్ బాబు, ఎంఆర్పిఎస్ జిల్లా నేత పెంకి సుధాకర్, రేజెటి అప్పారావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్న ఇంటివద్ద ఉగాది పంచాంగ శ్రవణం





**నర్సీపట్నం, మార్చి 30 మేజర్ న్యూస్ :** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన నివాసంలో కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని పెద్దలు, పార్టీ కార్యకర్తలతో ఉగాది పంచాంగ శ్రవణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా పూజ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. అనంతరం పురోహితుడు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాంగ శ్రవణం చేయడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుందని, రైతులు ఏరువాక ముహూర్తం, నూతన చిట్టా పుస్తకాలు ముహూర్తం ఇదే రోజున నిర్ణయించుకుంటారని అన్నారు. కొత్త అమావాస్య నూకాంబిక అమ్మవారి పండుగ ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించామని, ఇటువంటి ఉత్సవం ఎన్నడూ జరగలేదని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి పెద్దల అనుమతితో గరగలు తిరిగే ఆనవాయితీని మార్పు చేయనున్నట్లు తెలిపారు. నూకాంబిక ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి మళ్లీ సంవత్సరానికి సుమారు 50 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు చెప్పారు. బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయం కలశ పునఃప్రతిష్ట ఏప్రిల్ 12, శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భక్తులందరూ హాజరుకావాలని కోరారు.

నర్సీపట్నం శ్రీ స్వామి అయ్యప్ప ఆలయం నిర్మాణానికి సుమారు 40 సంవత్సరాలు పూర్తవుతున్నాయని, ప్రస్తుతం ఉన్న విగ్రహం పాతది కావడంతో, మే 8వ తేదీన ఉదయం 6 గంటల 54 నిమిషాలకు నూతన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీను, సభ్యులు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి. కౌన్సిలర్ రాజేష్ పాల్గొని ఉత్సవ నిర్వాహకులను ఘనంగా సన్మానించారు.

# మాజీ మంత్రి డాక్టర్ సీదిరిపై కేసు నమోదు



**పలాస, మార్చి 30, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తో పాటు ఆయన అనుచరులు 16 మంది పై కూడా కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలలోనికి వెళితే పలాస మండలం చిన్న నీలావతి గ్రామానికి చెందిన ప్రజాసంఘాల నాయకుడు తెప్పల. డిల్లీరావు మూడు నెలల క్రితం అ నుమానాస్పదంగా మతి చెందారు. దీనిపై డిల్లీరావు భార్య కమల తన భర్త హత్యకు గురయ్యారని కేసు విచారణ వేగవంతం చేయాలని ఫిర్యాదు చేశారు. అనంతరం పలుమార్లు పోలీసు స్టేషన్ కు వెళ్లి విచారణ ఎంత వరకు వచ్చిందని ప్రజాసంఘాలతో పాటు తామాడ కమల పలుమార్లు ప్రశ్నించినప్పటికీ రెండు, మూడు రోజులు అంటూ పోలీసులు చెప్పడంతో ఆమె వెనుతిరిగారు. మూడు నెలలు అయినా కేసు విచారణ లో పురోగతి లేకపోవడంతో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, డిల్లీరావు భార్య కమల, ప్రజాసంఘాలతో పాటు ఈ నెల 28వ తేదిన కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు డిల్లీరావు కేసుపై జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందించాలని వచ్చారు. ఎస్పీఅప్పటికి రాకపోవడంతో స్టేషన్ ముందు బైఠాయించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కాశీబుగ్గ డిఎస్పీ వి. వెంకట అప్పారావు ఇది సరైన పద్ధతి కాదని, మీకు న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయించాలని హెచ్చరించడంతో మంత్రికి డిఎస్ పి కి మధ్య వాగ్వివాదం చోటుచేసుకున్న విషయం విధితమే. అయితే ఈ నెల 28వ తేదిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన అనుచరులతో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు గుంపుగా చేరుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలిగించారనే ఆరోపణతో కాశీబుగ్గ పోలీసులు సీదిరి అప్పలరాజుతో పాటు ఆయన అనుచరులు 16 మంది పై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేయడంతో పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో చర్చనీయాంశమైంది.

# ప్రముఖ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



**(అక్కయ్యపాలెం మార్చి 30 మేజర్ న్యూస్)**

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని మద్దిలపాలెం రియల్ ఎస్టేట్ కార్యాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూతన పంచాంగాన్ని డాక్టర్. నండూరి రామకృష్ణ పంతులు ఆవిష్కరించారు. అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. కార్యాలయం అధిపతి శివ ప్రసాద్ రెడ్డి, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై తమ భవిష్యత్తు ఫలితాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు హాజరైనారు . ఈ నూతన సంవత్సరంలో ప్రజాలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ధర్మ మార్గంలో నడుస్తూ, ధార్మిక భావంతో జీవించాలని ఆశీర్వచనం అందజేశారు. డాక్టర్ నండూరి రామకృష్ణ పంతులు పంచాంగ పఠనం చేసి రాశిఫలాలు, వ్యవసాయ విషయాలు, తదితర అంశాల గురించి వివరించారు. శివ ప్రసాద్ రెడ్డి స్వయంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. తీపి, పులుపు, కారం, చేదు, ఉప్పు, వగరు రుచులతో కూడిన ఈ పచ్చడి జీవితంలోని అన్ని అనుభవాలను స్వీకరించే తత్వాన్ని తెలియజేస్తుందని పంతులుగారు వివరించారు. నూతన సంవత్. అనంతరం ప్రసాద వితరణ చేశారు. జరిగిన ఈ ఉగాది వేడుకలు ప్రజలందరికీ ఆధ్యాత్మిక భావన కలిగించింది. . ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో కార్యాలయం అధిపతి శివ ప్రసాద్ రెడ్డి, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.